పరివర్తన

మల్లవరపు సూర్యకాంతం

అర్బన్ కాలేజీ యూనివర్సిటీకి కొంచెం దూరంగా ఉంది. మధ్యలో లైబ్రరీ ఉంది.

నవంబరునెల. రవి లేదంతగా. నుంజుల్ల నిర్మల, సుధ విజయు క్లాసుమేట్సు బి. ఎ. లో. రమణిమాత్రం బి. ఎ. లిటిరేచరయినా విజయకి ముఖ్యమైన స్నేహితురాలు.

క్లాసు జరుగుతుండగానే ప్యూనువచ్చి ఆమెకోసం ఎవరో వచ్చారని చెప్పేడు విజయ సుద్దేశించి. విజయ తెక్క రల్‌ని అడిగి బయటికి వచ్చింది. లాను దగ్గర స్కూటరుతో విశ్వం నిలబడ్డాడు.

ఆమెనుచూసి 'విజీ! బాగా వచ్చేడు' అన్నాడు చెల్లెలి ముఖంలోకి చూసి. ఆమె ముఖంలో ఏమార్పు కనబడలేదు. ఏ భావనా లేదు.

'మీ ఇద్దరిమధ్య ఏ ఆలోచనలున్నా, నీవు మాత్రం ఇంటికి త్వరగా రా' అనేసి స్కూటరు స్టార్టు చేసేడు జవాబుకోసం ఎదురు చూడకుండానే.

పుస్తకాలు పట్టుకొని విజయ కాలేజి వెనక భాగానికి వచ్చి కూర్చుంది ఒంటరిగా. గతంలోకి వెళ్ళింది మనస్సు.

తాను అందగత్తెననే గర్వం విజయలో బాగా పేరుకున్నది అప్పుడు. బి. ఎ. ఫస్టియర్‌లో ఉండగ ఎవరో తన్ను చూడ్డానికి వస్తున్నారని అంతా అట్టహాసం చేసేరు ఇంట్లో. తనకిమాత్రం అప్పుడే పెళ్ళిచేసుకోవాలని లేదు. అయినా తన పెళ్ళి అయితేగాని అన్నయ్యపెళ్ళి కాదు.

అతను వంటరిగానే వచ్చేడు. బి. ఎ. ప్యాసయి ఏదో ప్రయివేటు కంపెనీలో అపాయింట్‌గా ఉన్నాడు. చూపులు అయ్యాయి. అతనిలో ఏ లోపములేదు. గాని—తన మనసెందుకో అతన్ని చేసుకోడానికి తిరస్కరించింది.

నచ్చకపోవడానికి కారణం అడిగేరు అందరూ ఇంట్లో. జవాబులు చెప్పలేక అతన్ని చేసుకోడానికి ఒప్పుకుంది తను. పెళ్ళి అయిపోయింది.

ఆరోజు...పెళ్ళిరోజు...వధువుకి వసంతం విరిసేరోజు—కన్నవాళ్ళకి... వరుపం ఉరకలు వేసే రోజు—తనని అతని సన్నిధికి పంపడానికి సన్నాహాలు అవుతున్నాయి. కాని తన మనస్సు మాత్రం కించిత్ చలించలేదు. ఏ కోతా సంతోషం లేదు.

విజయ తలుపు దగ్గర నిల్చుంది. పూలు పూలతండలో తేలుతు

తుంపుతూ విజయవైపు చూసేడు.

విజయు కదిల్లేదు అక్కడ్నుంచి. ఆమెకు దగ్గరగావచ్చి బుజాలపై చేతులువేసి ప్రేమతో 'విజ్జీ' అంటూ పిల్చి దగ్గరగా తీసుకోబోయాడు.

విజయు అతని పట్టునుండి దూరంగా అరిగింది. పెదవులపై నవ్వుగాని, లాలుగాని, కళ్లలో సంతోషంగాని మచ్చుకైనా కనబడలేదు రామానికి.

క్షణంసేపు ఆలోచించి 'ఈపెళ్లి ఇష్టం లేదా?' అన్నాడు భారంగా. ఆమె - జవాబు ఇవ్వలేదు. రామంలో ఒక్కసారిగా ఆశలన్నీ కుప్పలా కూలిపోయినట్లు, బ్రతుకంతా చీకట్లు అలుముకొన్నట్లు ఫీలయ్యాడు.

'చెప్పు భయం లేదు. ఆమూడు ముళ్లు వేసే సేను. ఎవరైనా చేసేది ఏమి లేదిక. మనలో మనం ఏర్పడింది తప్పు—'

'నేను వద్దనే చెప్పేను. పెద్దవాళ్ల ముచ్చట్లేత్పు, ఇవతలివాళ్ల ఉద్దేశాలు వాళ్లకి అక్కర్లేదు' అంది విజయు నిర్లిప్తతతో.

రామం గట్టిగా నిట్టూర్పు వదిలేడు. ఆ నిట్టూర్పు హృదయంలోని కోటి కోర్కెలను, ఆశల్ని కాల్చివేసిన మంట తాలూకు వేడిగాలి.

'అయినా, మళ్ళు చేను లోకం దృష్టిలో భార్యాభర్తలం. కనీసం ఈమూడు రోజులయినా ఈగదిలో కలిసి బ్రతకాలి. తదువరి కాలమే నిర్ణయిస్తుంది. తల్లిప్రేమను పొందలేదు పసితనంలో, వయస్సులో భార్య ప్రేమకూడ లభ్యంట్లి కాలేకపోయాను. ప్చ్... నాలాటి దురదృష్టవంతుడు ఎవరైనా ఉంటారా? నేనేమయినా తప్పుచేస్తే మన్నించు...' అన్నాడు రామం అన్యమనస్కుడై.

విజయు అతని వేదనని ఏంది. గాని ఖర్మ!... ఆమె మనస్సు ఆ మాటలకైనా చలించలేదు. రామం దిండుతీసి చాపమీద పడేసేడు పడుకోమన్నట్లు.

అలా మూడురాత్రులు గడిచిపోయాయి. సంగతి ఇంట్లో ఎవ్వరికి తెలియదు. రామం బాధనంతా హృదయంలోనే దాచుకున్నాడు. ఎక్కడా అసలేదు బయటికి. విజయులో ఏదో సంచలనం—ఒకమూలి పట్టుదల. రెండేటి మధ్య నలిగింది హృదయం. రెండునెలలు శూన్యమాసం పోయాక విజయే బయటపెట్టింది. అతనిదగ్గరకు వెళ్లడం తనకిష్టం లేదని. కూతుర్ని నిందించడం ఇష్టంలేని ఆ మాతృమూర్తి తనభర్తనే తిట్టుకుంది.

వ్యాంకి మాత్రం బాపంటె చాల అభిమానం. రెండుసార్లు దగ్గరుండి తీసుకొచ్చేడు ఆప్యాయత ఆదరణ లేకున్నా అతను అత్తారింటికి వచ్చేడు. అతనిలో ఏదోమూలో ఆశఉంది. ఆ ఆశే రప్పించింది అతన్ని. మంచి చీర పెలక్టుచేసి తెచ్చేడు రామం భార్య కోసం, తను విసరికొట్టింది. కాలేజీలో చేరింది మళ్ళీ. ఇంతలో అన్నయ్య పెళ్లి అయి వదిన వచ్చింది.

ఆయన రావడం ఇది మూడోసారి... రమణి విజయు దగ్గరికి వచ్చింది.

'ఏం తాణి! ఇక్కడ కూర్చున్నావు? ఏదో విశేషముండాలి.' అంది నవ్వుతూ.

'ఎక్కడ అనకు. ఆయన వచ్చేరని అన్నయ్య వచ్చి చెప్పేడు. నాకు వెళ్లాలో మానాలో తెలియడం లేదు.' అంది గడ్డి పరక నములుతూ.

'విజయా! నేనోమాట అంటాను ఏమనుకోకు అంత ఇష్టంలేనిదానివి ఎందుకు పెళ్లాడేవే?...'

'చెప్పద్దన్నా తింటేగద నామాట—పాలిమిటో అతనంటె...ఏమీ కాదు...ఇహ నేనేమి చెప్పలేను.' అంది తేన్నా.

'ఏది ఎలాగున్నా బాగుండదు. ఇంట్లో మాత్రం వెంటనే వెళ్లు. స్త్రీకి జీవితం వివాహం అంటు జరిగితే అది ఒక్కసారి జరిగిన పెళ్లి [illegible]

ఓం నమః శివాయ

కం. సోమశేఖరా, సుధీరా
సోమనాథా స్మరింతు నదా సర్వేశా నిన్
సోమేశా, భూతేశా,
సోమేశ్వరా, సురేశా, సన్నుతింతు భూశి.

కం. సోమయ్య, సృష్టించి తేంయ్య
సోమప్రభో నహించశేనయ్య సంసార సాగరమున్
సోమా ధవళ భాసా
సోమపాదా, సాధింతువా నృష్టోపేషిత,

కం. సోమన్న, సీవే మనిన
సోమదేవా, విభాకరా విభూతి
సోమాయ, హిమాయ
సోమవారిణ, బాధనాశన భూషింతున్.

కం. సోమప్రభో తప్పు నాదయ్య
సోలిపోతినయ్య, పరీక్షించక రక్షింపు
సోమరిగాను, సుమతి
సోషవచ్చె, సొమ్మసిల్లితి, వంబిదానై వలించితిన్.

రచయిత్రి: అనామధేయి

(ఇంతకుముందు 'శివభక్తురాలు' పేరుతో గేయాలు రాసిన ఈ రచయిత్రి భారత దేశంలో అందరికి తెలిసిన వ్యక్తే. వారు తమ గేయాలు 'అనామధేయి' పేరుతో ప్రచురించవలసిందిగా కోరటంవలన ఆ విధంగా వేస్తున్నాము. —సం!)

నిస్తుంది; దాని విలువ అతి కనిష్టమైనది. ...దుముళ్లతోనే మూడు కాలాల జీవితం ముచ్చట్లలో నిండుతుంది.'

'అతనంత అందంగా ఉండరు?'

చిన్నగా నవ్వింది రమణి. 'అందం ఎవరికి వదానికి అర్థం ఏమిటి? ఏది కొలబద్ద? మనం చూసే కంటిలోనే దృష్టిలోనే ఉంది. ఏకోణం నుంచి మన మనస్సుని కేంద్రీకృతం చేసుకుంటే ఆ కోణమే బాగు లేకున్నా, అది మన మనస్సుకి అందంగా కన బడుతుంది. అంతా మనస్సులో ఉంది. నన్నడిగితే నీ మనస్సుని మార్చుకో విజయా! అతను అందగాడు కాదుగాని కురూపి కాదుగా?... 'అతన్ని చూస్తే ఒక్కొక్క సారి చిన్న పిల్లల్ని చూసినట్టుంది' అన్నావు ఇదివరకు. అదే—భార్యగా ప్రేమించి అనురాగం పంచిపెట్టు, పసివాడిగా లాలించి, అదరించి బుజ్జగించు.' అంటూ తన అనుభవంలోని విషయాల్ని కూడ విప్పి చెప్పింది రమణి. రమణి మాటల్ని విని ఆశ్చర్య పోయిందీసారి.

'అయితే, నీవు అందంలేని వాడినైనా చేసుకుంటావా?'

'ఏం ఎందుకు చేసుకోకూడదు? నాకు మంచి మనస్సుగల వ్యక్తి కావాలి. భార్యను ప్రేమించి అదరించే భర్తగావాలి. అవే నాకు ముఖ్యం.'

అంతలో వచ్చే నెంబరు బస్సు వచ్చింది.

పరివర్తన

విజయ ఎక్కింది. రమణి లైబ్రరీ వైపు నడక సాగింది.

ఆయన గుమ్మంలోనే కూర్చున్నారు పేపరు చదువుతూ.

తన్ని చూసి, తలదించుకున్నారని వెంటనే. విజయ సరసరి గదిలోకి వెళ్ళిపోయింది

'రామం! లే వాయనా భోజనానికి.' అంటూ శాంతమ్మ అల్లుడ్ని ఆప్యాయంగా పిలిచింది.

'వద్ద బావా! సిలాటి బావగార్ని పొంద గల్గడం మా అదృష్టమనుకోవాలి.' అని స్నేహపూర్వకంగా బావగార్ని తీసుకొని వెళ్లేడు విశ్వం.

వాళ్ళందరి ఆదరాభిమానాలకి చలించి పోయాడు రామం. కాని ప్రాదయం దేన్ని యితే వెతుక్కుంటూ వచ్చిందో అది దొరక లేదు.

ఆ సాయంత్రం ప్రొద్దాబాదు వెళ్ళి పోడానికి నిశ్చయించుకున్నాడు రామం. ఆ మాట విని విశ్వం,

'మరో రెండు రోజులుండు బావా! సరదాగా గడుపుదాం. నేను సెలవు పెట్టేస్తాను' అన్నాడు. రామం హృదయం నుండి చేదీ నిట్టూర్పు వచ్చింది బయటికి. 'ఇక్కడికి రావాలనుకుంటాను అప్పుడప్పుడు. కాని వచ్చేక మనసేమిటో వెదిరిపోయి ఉన్న ఆనందాన్ని, ఉత్సాహాన్ని కూడా మింగే స్తుంది.'

'జీవితంలో అదృష్టం కలిసివచ్చినా, అనుభవించలేని అభాగ్యులెందరో ఉన్నారు. నీ బాధ నాకు తెలుసు బావా! అమ్మ చెప్పి జీవితాన్ని తలుచుకొని ఏడ్వడం లేదు. నీమంచితనం, నీస్థితిని తలచుకొని ఏడుస్తున్నది.'

రామం కళ్లలో నీళ్లు వచ్చేయి. ముఖం దాటుగా చేసుకొని కళ్లువత్తుకున్నాడు. విశ్వానికి అతని స్థితిని చూస్తే జాలి వేసింది.

రామం ట్రైనుకి వెళ్తూ కమలతో చెప్పడానికి గదిలోకి వచ్చేడు. అక్కడే కమల, విజయ ఉన్నారు.

'వెళ్తున్నాను చెల్లాయ్!' అన్నాడు నెమ్మదిగా. నాలాత్మగా విజయ చూపులు రామం మీపుకు తీసికొన్నాయి.

'మీరు మాత్రం రావడం మానేసకండి... మా అందరి కోసమన్న మీరు రాక తప్పదు.' అంది కమల. 'అలాగే, ప్రయత్నిస్తాను' అనేసి క్షణం పాటు గుమ్మం దగ్గర ఆగేడు. 'మరి వెళ్తాను.' అన్నాడు. ఎవరినో ఉద్దేశించి చెప్పినట్టుగా ఉన్నాయి ఆ మాటలు.

* * *

గిరీ వచ్చిన రామంకి మనసు గాయ పడింది. ఇల్లు బాగుపడుతుంది. ఇంట్లో గుండెల్లో పీటి చోటు చేసుకుని కూర్చుంది. రోజురోజుకీ అతనిలో ఏదో నిర్విచ్ఛిత్త, ఏదో బాధ గాయపడుతూ పోగేయు. స్నేహితుల బలవంతం వల్ల తప్పక వచ్చిన చోట్లకి తిరుగుతున్నాడు. కాని ఎక్కడా మనశ్శాంతి దొరకలేదు

ఆఖరికి నల్లని సిపాయే శరణ్యమయ్యింది రామంకి. అందులోనే సుఖాన్ని, తృప్తిని పొందసాగేడు. రామం స్థితినిచూసి ఆఫీసులో కొందరు విచారించేరు. వ్యసనానికి అలవాటు పడినందుకు స్నేహితులు కొందరు సంతోషపడ్డారు.

ఏది ఏమయిన రామం చూడని 'బార్' లేదు జంటనగరాలలో. తిట్టేవాళ్ళు లేరు. వద్దనేవాళ్ళు అంతకన్నా లేరు. ఏడ్చే తల్లి లేదు. ఇంక ఎవరికి కావాలి తను?...'అను కొన్నాడొకరోజు.

కాని—'నేనున్నాను. వద్దన్నయ్యా!...'



పరివర్తన

అంది ప్రక్కింటి శారద.

శారద ఉమన్సు వెల్‌ఫేర్‌లో క్లార్కుగా పనిచేస్తున్నది. ఆమెకో తల్లి తమ్ముడు ఉన్నారు.

రామం, ఉనికిని, క్షేమాన్ని అతిగా తెలుసుకొనేది ఆ అమ్మాయి ఒక్కతే.

మత్తుగా తాగిన్నాడు రామం ఇంటికి రావడం లేదు. కాని—అనుకోకుండా ఒక రోజు రామాన్ని స్కూటరుని తెలివిలేని స్థితిలో ఇంటికి చేరవేశారు ఎవరో. శారద కళ్లలో నీళ్లు వచ్చాయి ఆ రోజు అతని స్థితినిచూసి.

చెయ్యి పట్టుకొని తీసుకెళ్లి లోపల పడుకో పెట్టింది శారద.

రామం లేచి కూర్చుంటూ 'చూడు పిల్లాయ్! నేను...తాగానా ? ఏమైంది ? ఆ, తాగేను. అందులోనే ఉంది సు...ఖం... అంతా సుఖం...ఏ ఆలోచన...లు రావు. బలే...మందు. నా కెవ్వరున్నారు ? తల్లి ఉం...దా ? చచ్చింది ముసలి—భార్య హా...భార్య...నన్నుచూస్తేనే...అసయ్యం.. హా హా—నేను అందంగా లేనుకదూ?... చెప్పు—శారదా!' అంటూ చిన్న పిల్లాడిలా జాలిగా అడుగుతున్నాడు. అంతలోనే దోసిట్లో ముఖం దాచుకొని వలవల ఏడ్చేశాడు.

శారద అతని చేతుల్ని తప్పించి 'పదిన పన్తుంది. నీ విలా దిగజారిపోతే ఎలాగ? ..' అంది నెమ్మదిగా.

'హా హా—రాదు...వచ్చేదయితే...నెనెన్ని సార్లు వెళ్లినా, పలకరించనుగూడ పలకరించరేదు. ఎంతో ఆశతో వెళ్లేవాడిని... నిరాశతో మనస్సులేని మరబొమ్మనై... నస్తున్నాను. అంతే... నా బతుకింతే. నీ కెందుకమ్మా నామీద ఇంత ప్రేమ?...'

శారద హృదయం అతని మాటలకి నెన్నలా కరిగిపోయింది.

'నాకు అన్నయ్య ఉన్నా నీలా చూడడేమో అనిపిస్తుంది. చూడు—అన్నం తిను లేచి. నీకోసం బెండకాయకూర తెచ్చేను' అంది.

'వద్దు శారదా! నన్నిలా పడుకోని. నీ చేతివంట రేపు తింటాను. నాకేదోలా ఉంది. వెళ్లి పడుకో...'

విధిలేక శారద కానిని పాలు కలిపి ఇచ్చింది. అవి లాగి పడుకున్నాడు.

శారద తలుపు దగ్గరసా లాగి వెళ్లి పోయింది. పనివాడు తలుపు వేసుకున్నాడు.

పడుకోగానే నిద్రపట్టేసింది 'రామంకి ఆ రాత్రి. అలా పట్టడంకోసమే త్రాగు తున్నాడు. కొద్దిగంటలయినా, ఆలోచనల్ని, బాధల్ని అవతలికి నెట్టి బాహ్యాప్రపంచంతో సంబంధం లేనట్లుగా హాయిగా నిద్రపోవచ్చు ననుకొన్నాడు. ఆ అలవాటు నిత్యావసరమై పోయింది. వదలలేని వ్యసనమై కూర్చుం దిప్పుడు. అసాటి స్నేహితులంతా తప్పు కున్నారిప్పుడు.

రామానికి మేనేజరుగా ప్రమోషను వచ్చింది. అతని విజయితీ అతని సత్వ నర్తన—అతని జీవనప్రమాణాన్ని పెంచి, ఉత్తమవ్యక్తిగా నిలబెట్టింది.

కాలగర్భంలో రోజులు, దొర్లిపోతున్నాయి. సృష్టి కల్పించే చిత్రమైన నైపుణ్య కల్పనకు మానవులు ఎంతవరకు కారకులు? అని ప్రశ్నిస్తే జవాబు ఎవరు చెప్తారు?...

విజయికి ఆ రోజు మనస్సంతా ఏదో చికాకుగా ఉంది. కారణం ఇంటిలోని వ్యక్తులే కా వచ్చు. బాహ్యప్రపంచము కావచ్చు. రమణికి పెళ్లి అయ్యింది. అతను మద్రాసులో మెడికల్ ఫర్ములో పని చేస్తు న్నాడు. ఇద్దరు తన ముందునుండే వంక రించకుండానే వెళ్లిపోయారు.

ఇంటికి రాగానే కాఫీ ఏదని అడిగితే పదిన విసుక్కుంది.

ఏటా పుట్టినరోజుకని ముందురోజు విజయని షాపుకి తీసుకెళ్ళి చీర కొనిస్తే వాడు విశ్వం. కాని ఈసారి అలా చేయ లేదు. తనకు పట్టనట్లుగా ఊరుకున్నాడు.

రేపు పుట్టినరోజనగా పార్టీలు వచ్చింది విజయపేర. విజయ సంతకం పెట్టి పార్టీలు పిస్తింది' కంజీవరం పట్టుచీర—పాలనురుగు లాంటి తెలుపు. విజయ దాన్ని ఎవరికి చూప కుండా లోపలికి తీసుకెళ్లింది.

తలంటు పోసుకొని ఆ చీరకట్టుకొని కాలేజీ కెళ్లింది. చీరని చూసి అంతా బాగుందన్నారు. 'దేవకన్యలా ఉన్నావు.' అంది సునంద. 'ఎక్కడకొన్నావే' అంది భామ. 'నిన్నీ చీరలో తలంటుకోగా ఏగిరే ముంగురులని చూస్తే నిన్ను నేనే పెళ్ళా డేయాలని పిస్తోంది.' అంది వోరగ చూస్తూ.

ఆ రాత్రి పక్కమీద పడుకుందిగాని చాల రాత్రివరకు నిద్ర పట్టలేదు. ఏదో చెప్పలేని బాధ మనస్సులో ముసుకుంటు న్నది. 'ప్రపంచంలో అంతా ఇంతేనా ?' అనుకొంది. ఎదురుగోడకి వెళ్లినాటి ఫోటో—

విజయ లేచి కూర్చుంది. అటు ఇటు తిరిగింది. ఎక్కడ చూచినా నిశ్శబ్దం— హృదయంలో ఏదో చెప్పలాని వేదన—సతమత మవుతూ ఏరాత్రికో నిద్రకి లోనయ్యింది.



అనా ఉంటుందనా అన్నయ్య, వదిన ఇదివరకు అంత ప్రాంక్‌గా ప్రవర్తించ లేదు. ఇంట్లో అందరూ తనపట్ల అంత నిరంకుశంగా ఎందుకు ప్రవర్తిస్తున్నారో విజయకి అర్థంగాలేదు.

బి. ఎ. పరీక్షలయ్యాయి. పేపర్లన్నీ బాగానే వ్రాసింది. కాలేజీ లేకపోవడంవల్ల ఇంట్లో ఉండాలంటే బోర్‌కొడ్తున్నది విజయకి.

విశ్వం కమల సినిమాకి వెళ్లిపోయారు. శాంతమ్మ లోకాభిరామాయణం కోసము ప్రక్కింటి కెళ్లింది. విజయగూడ తల్లికి చెప్పి వీధికి బయలుదేరింది.

రిక్షా ఇళ్లు చేరేసరికి రాత్రి ఎనిమిది దాటింది.

ఇట్టరు మూర్చుకుందుకని స్టాండు డ్రగ్గరికెళ్లగా టేబులుపై కవరు కన్పించింది. కవరు చించి ఉత్తరం పైకి తీసింది.

'ప్రియమైన వదినకి,

శారద నమస్కరించి వ్రాయునది. నేనెవరో మీకు అంతగా తెలియకపోయినా నన్ను నేను ముందుగా పరిచయం చేసుకోకతప్పదు. నేను వెల్‌ఫేర్ సెంటర్‌లో పని చేస్తున్నాను. నేను అన్నయ్య ఉన్న వాటాకి ప్రక్కవాటాలో ఉంటాను. నా స్వంత అన్నయ్య అయినా అంత అభిమానంతో మాడడేమో. అన్నయ్య తన బాధనంతా నాతో చెప్తాడు.

ఒక్కమాట వదినా! మీ మగ్గిన్ని ప్రేమించినంతగా అన్నయ్య మరి ఎవర్ని ప్రేమించలేదంటాడు. ప్రతిక్షణం మీరాకకోసం ఎదురుచూస్తున్నాడు. ప్రతిక్షణం దేన్నో పోగొట్టుకున్న నిర్భాగ్యునిలా బాధపడ్తాడు. ఇంకో విషయం. ఈ విషయం వ్రాయాలని లేకున్నా, వ్రాయక తప్పలేదు. అన్నయ్య—వారం రోజులబట్టి ఇంటికే రాత్రిళ్లు రావడంలేదుట. మొన్న మ్యాటరుతోపాటు తెలివిలేని స్థితిలో ఎవరో వీధిలో వచ్చి ఇంటిదగ్గర వదిలేరు. ఇప్పటికైనా అర్థమయ్యిందా వదినా. అన్నయ్య ఎలాటి స్థితికి వచ్చేడో? రోజూ బార్‌కి వెళ్తున్నాడు. త్రాగని రోజంటూ లేదు. వద్దని ఎన్నోసార్లు బతిమాలేను. అయినా వినలేదు. 'నా కోసం బాధపడేవారు ఎవరున్నారు? ఈ సుఖంలో నా బాధంతా దూరమవుతోంది శారదా!—' అంటాడు. ఒక్కక్కరోజు త్రాగిన మైకంలో పసివాడిలా ఏడుస్తాడు. ఇప్పుడు చెప్పవదినా! అన్నయ్యస్థితిని చూస్తే నీకు జాలి కలగడంలేదా? భార్యగా నీవాతన్ని ప్రేమించి లాలించలేవా? స్త్రీగా నీ ధర్మాన్ని నిర్వర్తించలేవా వదినా! అన్నయ్య ఆరోగ్యం పాడయితే అది ఎవర్ని బాధిస్తుంది?... లోకం ఎవర్ని అంటుంది? నా మాటవిని ఒక్కసారి బాగా ఆలోచించు వదినా! మీ మనసు మార్చుకోమని ఈ మరదలు కోరుతున్నది. నా స్వంత అన్న కాకపోయినా, అతని హీనస్థితిని, ఆ బాధని చూడలేక, మీరు నా మాటలకి విలువ నిస్తారనే నమ్మకంతోనే ఈ ఉత్తరం రాస్తున్నాను. ఆలోచించు — చేయిదాటితే వందులాంటి బతుకులు దగ్ధమైపోతాయి. చేయి దాటిపోయింతర్వాత పశ్చాత్తాపం ప్రయోజనానివ్వదు. నేను మీ మనస్సు నొప్పించినట్లయితే క్షమించండి—

ఇట్లు
శారద.'

ఉత్తరం కదిలిన విజయ మనస్సులో భయంకరమైన కంపనం బయలుదేరింది. ఆలోచనలు—వెర్రి ఆలోచనలు — భయంకరమైన ఆలోచనలు—వాటిమధ్య అరటాకులా కొట్టుకుంటున్నది ఆమె గుండె. గది అంతా చీకటి— ఆ చీకట్లో తానొక్కతే— ఎవరులేరు. 'ఎవరు ఏమి కారు' అంది హృదయం. నిలబడ్డాడికి కాళ్లలో సత్తువ నన్నగిల్లుతున్నది. అలా కుర్చీలో వాలిపోయింది చైతన్యం లేనిదానిలా.

కళ్లముందు విచారంగా ఉన్న రామం కన్పించేడు. ఆ బొమ్మ చెదిరిపోయింది. త్రాగి రోడ్డుమీదపడ్డ రామం కన్పించేడు— గడ్డంపెంచి, చిక్కి శల్యమైన రామం కన్పించేడు ఆ కళ్లకి లీలగా. విజయు గట్టిగా కళ్లు మూసుకుంది భయంతో. ఆమె కాళ్లు గజగజ వణుకుతున్నాయి. అణువణువు 'నువ్వు...నువ్వు మనిషివి కాదు' అంటున్నట్లు ఫీలయ్యింది విజయు.

ఆమెలో ఏదో చైతన్యం—ఏదో చెప్పరాని వేదన—ఏదో మార్పు...

ఎన్నడు ఎదురూ చూడని విజయు రామం కోసం ఎదురుచూస్తున్నది. ఆమె ఎంతగా అతనికోసం తపిస్తున్నదో—ఆ నిరీక్షణ అంత

త్వరలో!
రంగు రంగుల బొమ్మలతో
బొమ్మరిల్లు
[సచిత్ర పిల్లల కథల మాసపత్రిక]
అన్నిచోట్ల డిపాజిట్లు కట్టగల సమర్థులైన ఏజంట్లు కావాలి. వివరాలకు వ్రాయండి
బొమ్మరిల్లు 80, ధనలక్ష్మి కాలనీ, మద్రాసు

మారాలా పోతోంది

'పరోక్షంలో ఉన్న అనంతం ప్రత్యక్షంలో లేదు' అన్నాడు వెనకటికో తచయిత. సత్యం రాశానే సాబాగిగా, వర్షిక అలేఖన లోని అంతరార్థం అనుభవించిన వాళికే తెలుస్తుంది. నిజమైన ప్రేమికగం అర్థము తాల ఉత్తమమైనది. ఆ అర్థాన్ని గ్రహించి పదుమకొని జీవితాన్ని స్వర్గతుల్యంగా మార్చుకొన్నవారే నిజమైన ప్రేమికులు నేటి సమాజంలో.

విజయకి ఇల్లు, ఇంట్లో మనుష్యులన్నా విపరీంచు కల్లుతున్నది. 'ఇందులో ఎవరు నాకు ఏమి కారు?' అన్న సత్యాన్ని తెలుసు కొంది. అయినా ఆడడానికి 'అహం' అనేది అప్పుడప్పుడు వ్యక్తిత్వంపై దెబ్బ తీస్తుం టుంది. విజయ ఆడదేగా? – అందుకే తనకు తానుగా భర్తను రమ్మని రాయలేక పోయింది.

విజయు నిరీక్షణలో ఆరునెలలు ఆటి పోయింది.

ఒకరోజు విజయ స్నేహితురాలు రమణి మద్రాసు నుండి వచ్చింది.

విజయు ఇంటికి వచ్చింది. ఇద్దరు తాం సేపు పిచ్చాపాటి మాట్లాడుకున్నారు.

మాటల మధ్యలో అంది రమణి. 'ఏం, నీవు యూనివర్సిటీలో చేరలేదేమి?' అని.

'చదవాలని లేదు.' ఆకేమని జవాబు చెప్పేందుకు రమణి ఆశ్చర్యపోయింది.

'కారణం...?' తిరిగి ప్రశ్నించింది రమణి.

'మనుషుకి సరదా లేనప్పుడు కారణం ఏది చెప్పాలి?' అంది నెమ్మదిగా. ఆ మాటల లోని అర్థం రమణికి తెలియకపోలేదు. అయినా తెలుసుకోవాలనే కుతూహలం ఉంది కదూ!...

'మైడ్రాదాదు వెళ్తున్నావా?'

'.....'

'నాకు తెలుసు. నీ మాటల్లో ఆ విషయం తేలిందిలే. విజయా! నాకు చాల వత్తలోషంగా ఉంది. నమ్మల్లో మేము మైడ్రాదాదు వస్తాము. అప్పుడు నీ ప్లో నాలుగురోజులుండాలి' అంది.

పొద్దుపోవడం వల్ల రమణి వెళ్ళి పోయింది.

'ఆ విజయ మ్యాట్నీ సినిమా కెళ్ళి వస్తుంటే వర్షిస్తోంది. సినిమా

పరివర్తన

చూస్తుండగానే తలనొప్పి వచ్చేసింది. ఆ ఏనిజా ఆమె శాశ్వత జీవితానికి తగ్గరై పోయింది.

ఇంటికి వచ్చి తన గదిలోకి వెళ్ళి పడు కుంది. కళ్ళుమూసుకున్నదే గాని ఎవరిదో కొత్త గొంతు, మాటలు లీలగా వినపడు తున్నాయి.

ఈ మధ్య కూతురి ప్రవర్తనను తల్లి పసిగట్టినట్లుంది. అందుకే కూతురి గది లోకి వచ్చి 'విజయా! రామం వచ్చాడే...' అంటూ కూతుర్ని తట్టి లేపింది.

లేచి ముందు గదిలోకి వచ్చి చూసింది.

విశ్వం రామం మాట్లాడుకుంటున్నారు. చూడడానికి మాత్రం నెలరోజుల్నుండి తిండి నిద్ర లేనట్లు అగుపించేడు విజయ కళ్లకి. గడ్డం పెరిగింది. బట్టలు మాసేయి. కళ్ళు లోతుకు పోయాయి. అలానే చూస్తూ నిల్చుంది గుమ్మం లోపల.

'అయితే ఎంతవరకు తిరిగేస్తు బావా!?' అడిగేడు విశ్వం.

'తిరిగేను గాని పెద్ద సరదాతో కాదులే. దొరకని మనశ్శాంతి దృశ్యాన్ని చూడ్డంలో సొందగలనేమో అనుకున్నాను. కాని అది దొరకలేదు, చేతిలో గవ్వ మిగలక పోయినా.' శాంతమ్మ కూతుర్ని పిలిచి 'కాఫీ పట్టు కెళ్ళావా?...' అంది.

'హు హు...నువ్వే ఇవ్వు.' అంది తల వంచుకుని.

మర్నాడు పీడి అరుగుమీద కూర్చుని సిగరెట్ కాలుస్తున్న రామంతో అంది సీతాలు.

'అమ్మగారు స్నానానికి రమ్మంటున్నారు' అని పిల్చింది.

తెలియక 'ఏ అమ్మగారు?...' అన్నాడు పరధ్యానంగా.

'ఇంకెవరు బాబూ!? తెల్లదీటి?... విజయమ్మగారు' అనేసి ముసి ముసి నవ్వులు వినరుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయింది

లేచి పెరట్లోకి వచ్చేడు రామం. వంటాపై బాల్చీలో వేడినీళ్లు, సబ్బు, టవలు రెడీగా ఉన్నాయి. తలత్రిప్పి గుమ్మం లోకి చూసేడు. విజయ గుమ్మం ప్రక్కగా నిల్చుంది అవధాలీ.

ఆమెకళ్లు 'పోనుకొండి' అని అర్థిస్తు న్నాయి. మెత్తనిగా స్నానపొడి ఉన్నాణ తుట్టుకొని నమ్మండగా విజయవెళ్లి స్నానం చేసిన వంచెను తడిపి ఆరవేసింది.

ఆవూట ఉండి రామం వెళ్ళిపోయాడు. వెళ్తున్నప్పుడు విజయ గదిముందుకు వచ్చి 'వెళ్తున్నాను' అనేసి కదిలిపోయాడు.

మూడునెలలు గడిచిపోయాయి. విజయకి పుట్టింట్లో రోజులు గడపటం చాల బాధగా తోచింది. అవ్యయ్య, వదిన తన ఉనికినే మరచిపోయి వాళ్లనరదాలు షికార్లు, పాటలో తీరమయ్యారు—

* * *

హటాత్తుగా వచ్చిన యువతిని చూసి శారద విస్తుపోయింది ముందు. కాస్త తమాయించుకొని 'రా వదినా!' అంటూ ఆప్యాయంగా పిల్చింది. వారిద్దరూ లోపలి కెళ్లిక ఏవ్నాళ్లనుండో పరిచయ మున్నట్లు మాట్లాడుకొన్నారు. ఉత్తరం రాసి తనకోదారి చూపినందుకు శారదకి కృతజ్ఞత తెల్పుకుంది విజయ. శారద విజయ వచ్చినట్లు రామానికి ఆఫీసుకి ఫోనుచేసింది. మరో పదినిమిషాలకల్లా మోటరుసైకిల్‌మీద రామం వచ్చేడు.

వ్యూన్ను పిల్చి కాఫీ తెమ్మన్నాడు. శారద అంది.

'అబ్బో, వదిన వచ్చిందనగానే అప్పుడే కాఫీకి తరుముతున్నావే. ఆకాఫీనని నే పూర్తి చేశానులే. ముందు ఇంట్లో వరుకులు వగైరాలు చూడు. రేపట్నుంచీ సికా హోటలు తిండి, నిన్ను స్నం లిపకుని పోలేయాతన్నా, రెండూ ... తప్పేయి నాకు' అంది పరిహాసంగా నవ్వుతూ.

'అవునవును నీల్లని తాల అలిసి పోయావ్!' అన్నాడు తిరిగి నెక్కిరింపుగా. ఆరోజు రామం ఆఫీసుకి వెళ్లలేదు. ఇల్లంతా సర్దడంలో సామాన్లు తెప్పించడంలో తీరమయ్యాడు.

విజయవచ్చి వారం అయింది. కాని ఇమవురిమధ్య మౌనమె రాజ్యం చేస్తున్నది. ఆమె ఎంత కల్పించుకొని మాట్లాడబోయినా తప్పించుకొని తిరుగుతున్నాడు. విజయకి ఏలోటు రానివ్వకుండా అర్థిలెస్తున్నాడు. కాని ఏ ఆనందాన్నైతే కోరుకొని వచ్చాత్తాపి హృదయంతో వచ్చిందో ఆ సుఖం దూరంగా ఉండిపోయింది. జీవితానికి– కావలసినన్ని లభించినా, ఏదో ఒకటి ఇంకా

విరిగి ఉంటుందని?

ఆమె హృదయం జేసికొరకైతే అరాటపడి, క్షణక్షణం తపిస్తున్నదో ఆ తపన అలభ్యమవుతున్నది. అయినా అబలకదూ!... నోరు విడచి అడగాలని ఎన్నోసార్లు అనుకుంది. ఏడ్చింది ఎన్నో రాత్రులు—

వెన్నెల—వెలవెల పోయింది. జాజులన్నీ వాడిపోతున్నాయి ఆమె వేడి నిట్టూర్పుల్లో పడి. అయినా రామం రాయిగా మారిపోయాడు. భర్తగా ఆమెపట్ల కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నాడు గాని, ఆమెలో రగిలే ... వేడి జ్వాలల్ని ఆర్పలేక పోతున్నాడు.

ఆ రాత్రి—విజయ రామం తెచ్చిన తెల్లచీర కట్టుకుంది. ముడివేసుకొని ముడిపై జాజిపూల దండ ముడిచింది. దేవలోకం నుండి దిగి వచ్చిన దేవకన్యలా ఉంది ఆమె సౌందర్యం—కాని ఏమిలాభం? స్త్రీగదూ!—ఆమెలోని కోర్కెలు పగ్గాల్ని వదిలిన తేళ్లలా పరుగులెత్తసాగేయి. భర్త అలస్యం—ఆమెలో నిరాశా నిస్పృహాల్ని రేపనెత్తేయి. కన్నీళ్ళు బుగ్గలపై చారలు కట్టేయి.

రాత్రి ఒంటిగంటకి తాగిన మైకంతో ఇంటికి వచ్చేడు. మెల్లిగా భర్తని చేతుల ఆసరాతో పక్కపై పడుకోబెట్టి బూట్లు సాక్సు విప్పింది. అలాగే నిద్రపోయాడు. మర్నాడు తన తప్పు తెలుసుకొని సిగ్గుపడిపోయాడు తనలో తానే. ఆమె ఏమనుకుందో అని బాధపడ్డాడు.

కాఫీ తెచ్చిన విజయ ముఖంలోకి చూసేడు. ఆమె రాత్రంతా ఏడ్చిందేమో, కళ్ళన్నీ వాచేయి.

'క్షమించు విజయా! నేనెంతో సిగ్గుపడుతున్నాను నిన్నటి నా ప్రవర్తనకి. ఇంకెప్పుడూ ఇలా జరగనివ్వనని మాట ఇస్తున్నాను' అన్నాడు. విజయ కళ్ల నుండి టపటపమని రెండు కన్నీటిబొట్లు టేబులుపైనున్న కాగితాలమీద పడ్డాయి.

ఖాళీ కప్పు తీసుకొని ఆమె వెళ్లిపోయింది లోపలికి.

ఎన్నోసార్లు ప్రశ్నించుకున్నాడు రామం. 'నేనేమైనా తప్పు చేస్తున్నానా?' అని మరి ఎందుకీ హృదయం వణుకుతున్నది? గుండెల్లో ఏమిటో మంట— ఆ మంట ఎలా చల్లార్చాలి. ఏం చేయాలి? అప్పును నేనెం చేయాలిప్పుడు?' అలా రోజూ అనుకొని తన్ను తాను ఆహ్వానించుకుంటున్నాడు. కాని ఆ విషయం దూరం చేయడానికి మార్గమే కనబడడం లేదు అతని మస్తిష్కానికి. అదే అతను చేయలేని పని. శారద రాగానే ఆమెతో అన్నాడు రామం. 'నీవు వదిన పేరడైజుకి వెళ్లండి మంచి సినిమా వచ్చింది. టికట్లు తెచ్చేను' అన్నాడు. విజయ రానందీ సారి.

ఎప్పుడూ శారదతోనే వెళ్ళడం తప్ప ఆయన రారు. ఆయనరాని ఆ సినిమాకి తనెందుకు వెళ్లాలి?' అనుకొంది కాని సినిమాకి శారదే రాలేకపోయింది ఆఫీసులో పనివల్ల.

రామం తయారయ్యాడు. విజయలో నూతన ఉత్సాహం పొంగులుతీరి వెల్లువలా ప్రవహించింది. తెల్లచీర పట్టుఅంచుది, అదేపట్టంచు లేత జాకట్టు—పాతికేళ్ళు దాటని యవ్వనం— రామం కళ్లు క్షణకాలం వశం తప్పేయి. అయినా నిగ్రహించుకున్నాడు.

సినిమా నించి తిరిగివచ్చి భోజనం చేసేరు కలిసే రామం పక్కమీద పడుకున్నాడు. విజయకి నిద్రపట్టలేదు ఆమెలో ఏదో తెలియని బాధ—ఏదో వెలితి ఏదో తీరనివాంఛ—హృదయాన్ని ముంచివేసింది.

రాత్రి గోడ గడియారం ఒంటిగంట కొట్టింది. మంచినీళ్ళకని రామం లేచేడు. నీళ్లు వెతుక్కుంటూ పక్కవైపు చూసేడు. అతనిగుండె వేగంగా కొట్టుకోసాగింది అతర ఊలో నెరటిన్లోకి వెళ్ళిచూసేడు, వరండా మీదున్న నిట్టపై మోకాళ్లమధ్య తల ఆన్చి కూర్చుంది విజయ.

—తాపంలో కాళ్ళు గొడమైపు పోతుంటే ఏదోవెయ్యి చెంపల్ని తాకినట్లుయి ఆ స్పర్శలోని అనుభూతికి వెనక్కి తిరిగింది. రామం రెండుచేతులతో ఆమె చెంపల్ని నిమురుతూ 'ఇలా మంచులో కూర్చుంటే ఆరోగ్యం పాడవదూ?...' అన్నాడు లాలనగా. విజయ కళ్లనుండి నీళ్లు జల జల రాలసాగేయి రామం వోదార్పు మాటలకి. 'ఛేఫోయ్' ఏడుస్తున్నావా?... ఛీ ఛీ...' అంటూ కన్నీళ్లు తుడిచి ఆమెను దగ్గరగా తీసుకొని హృదయానికి హత్తుకున్నాడు.

విజయ అతని ఒడిలో ఒదిగిపోతూ అంది 'నన్ను క్షమించరూ! నన్నెప్పుడూ మీనుండి దూరం చేయకండి. ఆబాధ నేను భరించలేనిక' రామం తల నిమిరేడు 'నీవు నా హృదయరాణివి' అన్నాడు నెమ్మదిగా.

'మీ హృదయం చాల మంచిది అందుకే నన్నాదరించగలిగేరు. జీవితంలో నల్లమబ్బులు కోయి తొలకరి చినుకులు రాల్తాయా? అని ఎంతగానో విలపించేదాన్ని చాలా రాత్రులు. వెన్నెలరాత్రులు వెక్కిరిస్తున్నట్లుగా ఉండేవి. శారద రాత్రుల్లో నా మనస్సు ఆ తాపానికి తట్టుకోలేక విలవిలలాడిపోయేది.

'పశ్చాత్తాపంతో ఇద్దరి హృదయాలు కరిగి, కల్మషం కడిగివేయబడింది. మానవునికి పశ్చాత్తాపంకన్న మించిన శిక్ష ఏదీ లేదు' అంటూ విజయని రెండుచేతులతో ఎత్తుకొని లోపలికి తీసుకొచ్చేడు రామం ●